తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
సోమవారం
27 అక్టోబర్ 2025
పేజీలు : 10

## సంధ్యారాణి పుస్తెలతాడు...
## చందన మెడలో గొలుసు లభ్యం

- కర్నూల్ ప్రైవేట్ బస్సు సజీవ దహనంలో దగ్ధమైన వారికి డిఎన్ఏ పరీక్షలు పూర్తి
- తల్లి కూతురు మృతదేహాలు అప్పగింత

**మెదక్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 26 (జనం సాక్షి):** ట్రావెల్ బస్ అగ్నిప్రమాదంలో కాలి బూడిదైన తల్లి, కూతురు మృతదేహాలను బంధువులకు కర్నూలు అధికారులు ఆదివారం సాయంత్రం అప్పగించారు. గురువారం సాయంత్రం కావేరి ట్రావెల్స్ బస్ బెంగళూరు బయలుదేరుతుండగా శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ప్రమాదంలో శివ్వాయి పల్లికి చెందిన మంగ సంధ్యారాణి, కూతురు చందనలు సజీవ దహనం అయిన సంగతి తెలిసిందే. మంటల్లో మృతదేహాలు గుర్తు పట్టలేనట్టుగా కాలిపోవడం మూలంగా నిర్ధారణ కష్టంగా మారింది. దీంతో అధికారులు మృతుల కుటుంబీకుల డీఎన్ఏ పరీక్షలు చేశారు. డిఎన్ఏ పరీక్షల రిపోర్టు ఆలస్యం కావడంతో మృతదేహాలను అప్పగించలేదు. మస్కట్ లో ఉండే సంధ్యారాణి భర్త ఆనంద్ కుమార్ గౌడ్, అఫ్జాబాద్ లో చదువుతున్న కుమారుడు ప్రహ్లాద్‌తో పాటు బంధువులు కర్నూల్ ఆసుపత్రికి వెళ్ళారు. ఆదివారం సాయంత్రం అధికారులు డిఎన్ఏ రిపోర్టు ఆధారంగా చనిపోయిన వారి మృతదేహాలను గుర్తించి సాయంత్రం బంధువులకు అప్పగించారు. కర్నూలు నుంచి స్వగ్రామానికి బయలుదేరినట్టు బంధువులు చెప్పారు. కాగా సంధ్యారాణి పుస్తెల తాడు, చందన మెడలో ఉన్న బంగారు గొలుసు లభించాయి. వాటిని అక్కడి అధికారులు కుటుంబ సభ్యులకు చూపించగా ఆనంద్ మావే అన్నట్టు నిర్ధారించారు. ఆనంద్ కుమార్ అతని చిన్న వయస్సులోనే తల్లి చంద్రకళ ను కోల్పోగా తండ్రి సిద్దాగౌడ్ పెంచి పెద్దచేశాడు. మస్కట్ లో ఉద్యోగం చేస్తూ స్థిరపడగా, కుటుంబం ఆనందంతో ఉండాల్సిన నేడు ఈ దుర్ఘటన విషాదాని నింపింది.



**సోమవారం ఉదయం అంత్యక్రియలు** :ట్రావెల్ బస్ అగ్నిప్రమాదంలో మృతి చెందిన సంధ్యారాణి, చందన అంత్యక్రియలు సోమవారం ఉదయం వారి సొంత గ్రామమైన శివాయిపల్లిలోనే నిర్వహిస్తున్నట్లు చేశారు. ఆనంద్ గౌడ్ మస్కట్ లో చాలా ఏళ్ళుగా ఉంటున్నా ఆయన తండ్రి సిద్దాగౌడ్ ఇక్కడే ఉంటున్నాడు. దీనితో స్వగ్రామంలోనే అంత్యక్రియలు చేస్తున్నట్లు చెప్పారు. ఆదివారం అర్ధరాత్రి తర్వాత మృతదేహాలు స్వగ్రామానికి వచ్చే అవకాశం ఉంది.

## బెదిరింపులకు భయపడి రైతు ఆత్మహత్య



- మినుము చేను ధ్వంసం చేశారని ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నాడు
- మృతదేహంతో మండల కేంద్రంలో కుటుంబ సభ్యులు ధర్నా
- పాల్గొన్న వివిధ పార్టీలకు చెందిన నాయకులు, బిసి పొలిటికల్ జేఏసీ రాచాల యుగేందర్ గౌడ్

**రేవల్లి, అక్టోబర్ 26 (జనంసాక్షి)** కష్టపడి పండించిన మినుము చేనులో అక్రమంగా టిప్పర్లతో ధ్వంసం చేశారని ఓ రైతు గడ్డి మందు తాగి పొలంలో ఆత్మహత్య చేసుకున్న ఘటన ఏదుల మండల కేంద్రంలో చోటు చేసుకుంది. మృతుడి చిన్న తమ్ముడు మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం.. ఏదుల మండల కేంద్రానికి చెందిన కొమ్ము ఆంజనేయులు (50), భార్య అంజనమ్మ ఇద్దరు కూతుర్లు ఉన్నారు. వృత్తి వ్యవసాయం. ఆంజనేయులుకు ఎకరనర పొలం ఏదుల శివారులో గలదుఏదుల శివారులో గలదు. అట్టి పొలము పాలమూరు-రంగారెడ్డి, ఏదుల రిజర్వాయర్‌లో ముంపునకు గురైంది. నష్టపోయిన ఎకరనర పొలంలో నుండి 10 గుంటల భూమికి నష్టపరిహారం అందలేదు. దీంతో మిగిలిన పొలంలో మినుముపంట వేసుకున్నాడు. ఇదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి రిజర్వాయర్ లో సబ్ కాంట్రాక్టర్ గా పని చేస్తున్నాడు. మినుము చేను వేసిన బాధితుడి పొలంలో నుండి కాంట్రాక్టర్ చెందిన టిప్పర్ల ద్వారా పంట పొలాన్ని తొక్కించి ధ్వంసం చేశారు. ఇది గమనించిన బాధితుడు ప్రశ్నించడంతో, తనకు ఈ రిజర్వాయర్లో పొలం లేదంటూ కేఎన్ఆర్ కంపెనీ సైట్ ఇంచార్జ్ శేఖర్ రెడ్డి ద్వారా శ్రీనివాస్ రెడ్డి స్థానిక రేవల్లి మండల పోలీస్ స్టేషన్‌లో ఆంజనేయులుపై ఫిర్యాదు చేయించారు.

## నవీన్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి

- మంత్రులు ప్రచారం



**వెల్దండ అక్టోబర్ 26 (జనంసాక్షి) :** జూబ్లీహిల్స్ మధురానగర్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తరపున రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క, నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి గార్లతో కలిసి వెల్దండ మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్ కిసాన్ సెల్ తాలూకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి రాష్ట్ర మాజీ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి తక్కలపెల్లి శేఖర్ జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షులు కొయ్యల పుల్లయ్య మండల మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కదారి శ్రీనివాస్ యాదవ్ రాగాయిపల్లి మాజీ సర్పంచ్ రాములు యాదవ్ సీనియర్ నాయకుడు చందు పాల్గొని ప్రచారంలో నవీన్ యాదవ్ గారిని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా ప్రజలకు మేలు చేస్తుందని కాలనీ లో ఎటువంటి సమస్యలు ఉన్న పరిష్కరిస్తాం దని ప్రచారం చేశారు.



## సదర్ ఉత్సవాలలో జగ్గారెడ్డి

**సంగారెడ్డి టౌన్ అక్టోబర్ 26 (జనం సాక్షి)** సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ రోడ్ లో పెద్ద గొల్ల సదర్ ఉత్సవం, ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో గాయని గాయ కులు ఆలపించిన పాటలు ఆకట్టుకు న్నాయి. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కూన సంతోష్ పాల్గొ న్నారు. సదర్ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిం చిన ప్రతినిధులను ఈ సందర్భంగా జగ్గారెడ్డి అభినందించారు.

## పాగుంట శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి సేవలో ఎంపీ అరుణ



**మల్దకల్, గట్టు, అక్టోబర్ 26 (జనంసాక్షి) :** గద్వాల జిల్లా కేటీ దొడ్డి మండలం పాగుంట శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి వారిని మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ మర్యాదలతో ఆలయ అర్చకులు, ఈవో పురేందర్ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, జిల్లా కోశాధికారి మీర్జాపురం రామచంద్ర రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాజేష్, బిజెవైయం జిల్లా అధ్యక్షులు మీర్జాపురం వెంకటేశ్వరరెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షులు దరూరు కిష్టాప్ప, మండల అధ్యక్షులు శ్రీనివాసులు, తిమ్మారెడ్డి, శ్రీపాద రెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు కృష్ణం రాజు,చిత్తారి కిరణ్, ఎర్ర భీమ్ రెడ్డి,మైలగడ్డ రాములు, సూర్యకాంత్ రెడ్డి, బాబు రెడ్డి, దేవేందర్ రెడ్డి, అశోక్, కృష్ణ కాంత్ గోవిందు, నర్సిరెడ్డి, ఉమిత్యాల కర్రెప్ప, కృష్ణ, వచ్చానాయక్, నాగిరెడ్డి ముంగిలి విరేష్ అంపిరెడ్డి ఈరన్న, గోవిందు, కొండయ్య, దాసరి వెంకటప్ప పాల్గొన్నారు.




## ఆదిశిలవాసుడికి వెండి వితరణ

**మల్దకల్ అక్టోబర్ 26 (జనంసాక్షి)**
మండల కేంద్రంలోనిశ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానమునకు వెండి తొడుగులకు 108 కేజీల వెండి సేకరణలో బాగంగా ఆదివారం బెంగళూరుకు చెందిన భీమన్న జయలక్ష్మి దంపతులు శ్రీ స్వామివారికి100 గ్రాముల వెండిని స్వామివారి పాదాల చెంత ఉంచి దేవస్థానం వారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మధుసూదనాచార్యులు, వాల్మీకి పూజారులు,చంద్రశేఖర్ రావు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి



**రాజాపూర్, అక్టోబర్ 26(జనంసాక్షి) :** మండల పరిధిలోని కుచ్చర్కల్ గ్రామపంచాయతీకి చెందిన జక్క శ్రీను కూతురు స్వాతి వివాహానికి 10,000/- రూపాయల ఆర్థిక సహాయంను బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్ గౌడ్, నర్సింలు, బోయ శ్రీశైలం, జక్క శ్రీశైలం, రవి, రాఘవేందర్, రాజేష్, మరియు గ్రామస్తులు మరియు బీఆర్ఎస్ నాయకులు, యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడే పెన్షనర్ల సమస్యపై కలెక్టర్‌కు మెమోరాండం



**గద్వాల, అక్టోబర్ 26 :** గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర పెన్షన్ల సమస్యలపై సోమవారము జోగులాంబ గద్వాల కలెక్టర్ కు మెమోరాండం అందజేయడం జరుగుతుందని జిల్లాలోని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు అధిక సంఖ్యలో వచ్చి జయప్రదం చేయాలని పెన్షనర్ల సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 2024 నుండి పెన్షనర్లకు సంబం ధించినటువంటి బిల్లులు రావడం లేదని, తాము దాచుకున్న జిపిఎఫ్ పైసలు కూడా ప్రభుత్వం ఇవ్వడం లేదని, గతంలో ఎన్నోసార్లు ప్రభుత్వానికి విన్నవించిన నిమ్మకు మీరెక్కినట్లు వ్యవహరిస్తున్నారని నేడు కలెక్టర్‌కు మెమొరండం సమర్పించిన అనంతరం ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్ర పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో రాజధాని హైదరాబాదులో పెన్షనర్ల తల్లి, పిల్లలతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఈ సందర్భంగా వారు అన్నారు.ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా పెన్షనర్ల సంఘం అధ్యక్షులు అబ్దుల్ బాబు,ప్రధాన కార్యదర్శి శంకర ప్రభాకర్,రాష్ట్ర కార్యదర్శి కె.సి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# బెదిరింపులకు భయపడి రైతు ఆత్మహత్య

అనంతరం ఆంజనేయులు రెండో తమ్మునికి శ్రీనివాస్ రెడ్డి ఫోన్ చేసి, మీ అన్నని అరెస్ట్ చేయి స్తానని బెదిరించడం జరిగింది. విషయం తెలుసుకున్న ఆంజనేయు లు భయభ్రాంతులకు గురై గురువారం రాత్రి తనపొలంలో గడ్డిమందు తాగాడు. ఆంజనే యులు తన కూతురికి జరిగిన విషయమంతా ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి నేను చనిపోయిన సరే శ్రీనివాసరెడ్డిని వదిలి పెట్టొద్దు అని చెప్పి గడ్డి మందు తాగాడు. వెంటనే కుటుంబ సభ్యులు బాధితున్ని హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ కి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధరాత్రి సమయంలో మృతి చెందారు. ఆంజనేయులు చావుకి కారణం శ్రీనివాసరెడ్డి, కెఎన్ఆర్ కంపెనీ ఇంచార్జ్ శేఖర్ రెడ్డి కారణమని మృతుని కుటుంబ సభ్యులు, బంధువులు ఆదివారం ఉదయం 10 గంటలకు ఏదుల మం డల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర కుటుంబ సభ్యులు గ్రామస్తులతో ధర్నాకు దిగారు. మృతుడి కుటుంబానికి తగిన న్యాయం చేసి, నిందితులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి బీసీ పొలిటికల్ జె ఏ సీ రాచాల యుగేందర్ గౌడ్, జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎండి. జబ్బార్, బిజెపి జిల్లా అధ్యక్షుడు నారా యణ, ఏదుల, రేవల్లి మండల ధర్మ సమాజ్ పార్టీ నాయ కులు మద్దతు తెలుపుతూ ధర్నాలో పాల్గొన్నారు.



### సబ్ కాంట్రాక్టర్ బెదిరింపులకు భయపడి రైతు ఆత్మహత్య

**- మినుము చేను ధ్వంసం చేశారని రైతు ఆత్మహత్య**
**- మృతదేహంతో మండల కేంద్రంలో కుటుంబ సభ్యులు ధర్నా**
**- పాల్గొన్న వివిధ పార్టీలకు చెందిన నాయకులు, బిసి పొలిటికల్ జేఏసీ రాచాల యుగేందర్ గౌడ్**
**- సంఘటన స్థలానికి చేరుకున్న వనపర్తి సిఐ కృష్ణయ్య**
**- భారీగా మోహరించిన పోలీసు బలగాలు**

**రేవల్లి, అక్టోబర్ 26 (జనంసాక్షి)**
కష్టపడి పండించిన మినుము చేనులో అక్రమంగా టిప్పర్లతో ధ్వంసం చేశారని ఓ రైతు గడ్డి మందు తాగి పొలంలో ఆత్మహత్య చేసుకున్న ఘటన ఏదుల మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మృతుడి చిన్న తమ్ముడు మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం.. ఏదుల మండల కేంద్రానికి చెందిన కొమ్ము ఆంజనేయులు (50), భార్య అంజనమ్మ ఇద్దరు కూతుర్లు ఉన్నారు. వృత్తి వ్యవసాయం. ఆంజనేయులకు ఎకరనర పొలం ఏదుల శివారులో గలదు. అట్టి పొలము పాలమూరు-రంగారెడ్డి, ఏదుల రిజర్వాయర్ లో ముంపునకు గురైంది. నష్టపోయిన ఎకరనర పొలంలో నుండి 10 గుంటల భూమికి ప్రభుత్వము నుండి నష్టపరిహారం అందలేదు. దీంతో మిగిలిన పొలంలో మినుముపంట వేసుకున్నాడు.

ఇదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి రిజర్వాయర్ లో సబ్ కాంట్రాక్టర్ గా పని చేస్తున్నాడు. మినుము చేను వేసిన బాధితుడి పొలంలో నుండి కాంట్రాక్టర్ చెందిన టిప్పర్ల ద్వారా కొంత పంటపొలాన్ని తొక్కించి ధ్వంసం చేశారు. ఇది గమనించిన బాధితుడు ప్రశ్నించడంతో, తనకు ఈ రిజర్వాయర్లో పొలం లేదంటూ కేఎన్ఆర్ కంపెనీ సైట్ ఇంచార్జ్ శేఖర్ రెడ్డి ద్వారా శ్రీనివాస్ రెడ్డి స్థానిక రేవల్లి మండల పోలీస్ స్టేషన్ లో ఆంజనేయులుపై ఫిర్యాదు చేయించారు. అనంతరం ఆంజనేయులు రెండో తమ్మునికి శ్రీనివాస్ రెడ్డి ఫోన్ చేసి, మీ అన్నని అరెస్ట్ చేయి స్తానని బెదిరించడం జరిగింది. విషయం తెలుసుకున్న ఆంజనేయులు భయభ్రాంతులకు గురై గురువారం రాత్రి తనపొలంలో గడ్డిమందు తాగి, తన కూతురికి జరిగిన విషయమంతా ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి నేను చనిపోయిన సరే శ్రీనివాసరెడ్డిని వదిలి పెట్టొద్దు అని చెప్పి గడ్డి మందు తాగాడు. వెంటనే కుటుంబ సభ్యులు బాధితున్ని హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ కి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధరాత్రి సమయంలో మృతి చెందారు. ఆంజనేయులు చావుకి కారణం జి. శ్రీనివాస్ రెడ్డి, కెఎన్ఆర్ కంపెనీ ఇంచార్జ్ శేఖర్ రెడ్డి కారణమని మృతుని కుటుంబ సభ్యులు, బంధువులు ఆదివారం ఉదయం 10 గంటలకు ఏదుల మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర గ్రామస్తులతో ధర్నాకు దిగారు. మృతుని కుటుంబానికి తగిన న్యాయం చేసి, నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దీంతో పరిస్థితి ఉధృతం అవడంతో వనపర్తి సిఐ కృష్ణయ్య భారీగా పోలీసు బలగాలతో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. దీంతో కేఎన్ఆర్ కంపెనీ యాజమాన్యం మృతుని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి బీసీ పొలిటికల్ జెఏసీ రాచాల యుగేందర్ గౌడ్, జిల్లా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎండి. జబ్బార్, బిజెపి జిల్లా అధ్యక్షుడు నారాయణ, ఏదుల, రేవల్లి మండలాల ధర్మ సమాజ్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున మద్దతు తెలుపుతూ ధర్నాలో పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణే ధ్యేయంగా కార్డెన్ సెర్చ్

**- డీఎస్పీ వెంకటేశ్వర్లు**



**జడ్చర్ల, అక్టోబర్ 26 (జనంసాక్షి):** పట్టణంలో నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగిందని మహబూబ్ నగర్ డిఎస్పి వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా ఎస్పీ డి. జానకి ఆదేశాల మేరకు డిఎస్పి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జడ్చర్ల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ఆదివారం ఉదయం బాదేపల్లి శాంతినగర్, శ్రీరామ్ నగర్ ప్రాంతాల్లో విస్తృతంగా కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. 150 ఇండ్లను సోదాలు చేసి సరైన పత్రాలు లేని 19 బైకులు స్వాధీనం చేసుకుని, 6 ఆటో రిక్షాలు అనుమానాస్పదంగా ఉండడంతో ధ్రువీకరణ కోసం పోలీస్ స్టేషన్ కు తరలించారు. కాలనీలో నివాసం ఉంటున్న సందేహా స్పద వ్యక్తులపై విచారణ చేపట్టి, కొన్ని ఇండ్లలో అసాధారణ కదలికలు గమనించి మౌలిక సమాచారం సేకరించారు. ఈ సందర్భంగా డిఎస్పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజల భద్రత మా మొదటి కర్తవ్యం అని, కార్డెన్ సెర్చ్ ద్వారా అనుమానాస్పద వ్యక్తులు, అక్రమ వాహనాలు, నేర చట్టాలు గుర్తించి నివారించడం, గుండాలు, డ్రగ్స్, మత్తు పదార్థాల సరఫరా వంటి నేరాలపై కట్టుదిట్టమైన నిఘా ఉంచడం, ప్రజల్లో పోలీసులపై విశ్వాసం పెంపొందించి భద్రత వాతావరణం నెలకొల్పడం కార్డెన్ సెర్చ్ ప్రధాన ఉద్దేశం అన్నారు. ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సరైన పత్రాలు లేని వాహనాలను నడపరాదని, కొత్తవారు అద్దెదారులుగా వచ్చినప్పుడు వారి వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్ లో నమోదు చేయాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే డయల్ 100 కు, లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. జిల్లా పోలీసులు ప్రజల భద్రతకు కట్టుబడి ఉన్నారని, శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఇటువంటి తనిఖీలు తరచుగా కొనసాగుతాయని అన్నారు. కార్యక్రమంలో జడ్చర్ల టౌన్ సిఐ కమలాకర్, రూరల్ సీఐ నాగార్జున గౌడ్, ఎస్ఐలు జయప్రసాద్, మల్లేష్, ఖాదర్, చంద్రమోహన్, రాజాపూర్ ఎస్సై శివానంద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి వర్క్‌షాప్‌ను విజయవంతం చేయండి

### ప్రిన్సిపల్, వర్క్ షాప్ కన్వీనర్ డాక్టర్ పి. రాములు




**నాగర్ కర్నూల్, అక్టోబర్ 26(జనంసాక్షి)**
నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలంలోని పాలెం గ్రామంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో ఈనెల 28 మంగళవారం రీసెర్చ్ మెథడాలజీ పై ఒకరోజు జాతీయ స్థాయి వర్క్‌షాప్ జరగనుందని ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాములు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున విద్యార్థులు అధ్యాపకులు, విద్యావేత్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వర్క్ షాప్ కు సంబంధించిన కరపత్రం ను శనివారం కళాశాల ప్రాంగణంలో అధ్యాపకులతో కలిసి విడుదల చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ వర్క్‌షాప్ గణితం, కామర్స్ మరియు ఐక్యూఏసీ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్నదని తెలిపారు. ఈ వర్క్‌షాప్‌లో పాల్గొనే వారికి ఉన్నత నాణ్యత గల విద్యా, శాస్త్రీయ పరిశోధనలు చేయ డానికి అవసరమైన జ్ఞానం, పద్ధతులు, సాధనాలు అందించడమే లక్ష్యమని చెప్పారు. ఈ వేదిక ద్వారా అధ్యాపకులు, పరిశోధన పండితులు, పీజీ విద్యార్థులలో బలమైన పరిశోధన సంస్కృతిని ప్రోత్సహించ బడుతుందని పేర్కొన్నారు. విభిన్న



రంగాల ప్రముఖ విద్యా వేత్తలు, పరిశోధన నిపుణులు మరియు అభ్యా సకులు తమ అనుభవాలు, నైపుణ్యాలు పంచుకునే వేదికగా ఈ వర్క్ షాప్ నిలుస్తుందని తెలిపారు. వర్క్‌షాప్‌లో పాల్గొనేవారు పరిశోధన రూపకల్పన, డేటా సేకరణ పద్ధతులు, గణాంక విశ్లేషణ, ఫలితాల వివరణ,కాపీరైట్, నైతిక అంశాలు, పరిశోధన రచన, సూచనల కోసం డిజిటల్ సాధ నాల వినియోగం వంటి అంశాలపై అవగాహన పొందుతారని వివరించారు. ఇంటరాక్టివ్ సెషన్లు, చర్చలు, ప్రాక్టికల్ డెమోన్స్ట్రేషన్ల ద్వారా పాల్గొనేవారిలో విమర్శనాత్మక ఆలోచన, విశ్లేషణాత్మక సామర్థ్యం, పరిశోధన ఖచ్చితత్వం వంటి నైపుణ్యాలు పెంపొందుతాయని డాక్టర్ పి. రాములు విశ్వాసం వ్యక్తం చేశారు. విద్యార్థులు అధ్యాపకులు క్రింది లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవ చ్చని సూచించారు. https://forms.gle/1yb24iWoJ8s2ruRi9. మరిన్ని వివరాలకు 9866266010 సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుష్మ, లైబ్రేరియన్ డాక్టర్ వర్గాల శ్రీనివాసులు, అధ్యాపకులు డాక్టర్ నాగరాజు, డాక్టర్ స్వప్న, డాక్టర్ నాగలింగం, వెంకటేష్, రమేష్, యాదగిరి, మనోజ్ కుమార్, ప్రకాశ్ బాబు, రాములు, నరసింహ, రికార్డ్ అసిస్టెంట్ బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.



## మన్ కీ బాత్ వీక్షించిన బీజేపీ నాయకులు

**రేవల్లి, అక్టోబర్ 26 (జనంసాక్షి)**
భారత ప్రధాని నరేంద్ర మోడీ 127వ ఎపిసోడ్ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వనపర్తి వనపర్తి జిల్లా బిజెపి అధ్యక్షుడు డి. నారాయణ స్వగృహములో వారి కుటుంబ సభ్యులతో కలిసి వీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, జిల్లా కార్యదర్శి మనీ వర్ధన్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన సుగుణ 22వ వర్ధంతి సభ



**గద్వాల నడిగడ్డ, అక్టోబర్ 26 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఆదివారము రామిరెడ్డి నివాసం లో స్వేచ్ఛా అధ్యక్షతన సభ జరిగింది. "ప్రజా ఉద్యమాలు ప్రస్తుత పరిస్థితి రాజ్యం పాత్ర" అనే అంశంపై సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి మాట్లాడుతూ ఏ ఉద్యమాలైన తాత్కాలికంగానే వెనకడుగు వేశాయని, దీర్ఘ కాలిక పోరాటం చేసే ఉద్యమాలు ఇప్పుడు వస్తున్న సంక్షోభాలను దాటుకుని వెళ్లిన చరిత్ర ఉన్నదని ఉద్యమాలు ఎప్పటికీ ఆగిపోవని, ప్రజలు కష్టాలు ఉన్నంతవరకు ఉద్యమాలు ఉంటాయని అన్నారు. అడ్వకేట్ మధు బాబు మాట్లాడుతూ సుగుణక్క విద్యార్థి ఉద్యమంలో ముందు ఉంటూ, నల్లమల్ల ఉద్యమాన్ని నడిపే స్తాయికి ఎదిగిందని అన్నారు. వెంకటకృష్ణ మాట్లాడుతూ తనతో పాటు చదువుతున్న క్రమంలో సుగుణ నిర్ణయించుకొని ప్రజల కొరకు పని చేయడానికి పూర్తికాలం కార్యకర్తగా వెళ్లిందని,ఆమెకి ఎంతో ఉన్నత విలువలు ఉన్నాయని ఆయన అన్నారు. సిఎంఎస్ జ్యోతి మాట్లాడుతూ మను వాద సంస్కృతిని వ్యతిరేకిస్తూ మానవ విలువలు నెలకొల్పే సంస్కృతికి దారులు వేయాలని తెలిపారు. తెలంగాణ ప్రజా ఫ్రంట్ శంకర ప్రభాకర్ మాట్లాడుతూ సుగుణ కుటుంబంతో రామిరెడ్డితో తనకున్నా అనుబంధాన్ని పంచుకున్నారు. ఇంకా ఈ సభలో పౌర హక్కుల సంఘం సుభాన్, విజయభాస్కర్, తెలంగాణ రైతాంగ సమితి గోపాల్, అఖిలపక్ష కమిటీ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, సుగుణ తమ్ముడు బార్ కౌన్సిల్ నెంబర్ కొండారెడ్డి, చెల్లెలు విజయ, తల్లి వేదమ్మ,బంధుమిత్రుల తో పాటు గౌస్,శోభ పాటలు పాడి సబికులను ఉత్తేజ పరిచారు.

## రామాలయంలో వైభవంగా తులసి పూజలు, కార్తీక దీపారాధన

**నాగర్ కర్నూల్, అక్టోబర్ 26 (జనంసాక్షి) :** నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో గల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో కార్తీకమాసం పురస్కరించుకొని ఆదివారం నాడు తులసీమాతకు ప్రత్యేక పూజలు, కార్తీకదీపరాధన వైభవంగా భక్తులచే నిర్వహించినట్లు రామాలయ ప్రధాన అర్చకులు కండాడై వరద రాజన్ అయ్యంగార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ కార్తీక మాసంలో ప్రతిరోజు విశిష్ట పూజలు సామూహిక కార్తీకదీపం ఆకాశ దీపోత్సవం వేదమం త్రోచ్ఛారణల మధ్య భక్తులచే నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాధ, వెంకట్రామన్, విజయలక్ష్మి, వేణుగోపాల్, విద్యాలక్ష్మీ, కరుణశ్రీ, రమాదేవి, కుమారస్వామి, బొడ్డు పాండు, అరుణ, పుల్లయ్య, సుజాత, రాజు, యాదమ్మ, నందకిశోర్, ప్రగతి, భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బస్సు ప్రమాద మృతుల కుటుంబ సభ్యులకు ఎక్స్గ్రేషియా అందజేత

**మల్దకల్ అక్టోబర్ 26 (జనంసాక్షి)**



ఈనెల 24న కర్నూలు జిల్లాలో జరిగిన ప్రైవేట్ ట్రావెల్ బస్సు ప్రమాద ఘటనలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఆరుగురు మృతి చెందారు.రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్గ్రేషియా ప్రకటించడంతో మృతిచెందిన చందన మంగ, సంధ్యారాణి ( హైదరాబాద్ ), మేఘనాథ్(కోదాడ), అనూష (నల్గొండ)బొంత ఆదిశేషగిరిరావు (హైదర్గూడా), కెనుగ దీపక్ (రాయగడ్) కుటుంబ సభ్యులకు తెలంగాణ ప్రభుత్వం తరపున జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ ఆదేశాల మేరకు ఆదివారం ఆర్డిఓ అలివేలు కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రి లో రూ.5 లక్షల చొప్పున చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపిఓ నాగేంద్రం,ఎర్రవల్లి తహసిల్దార్ నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కురుమూర్తి రాయుడి ఆభరణాల ఊరేగింపు



**వనపర్తి బ్యూరో అక్టోబర్ 26 జనంసాక్షి :** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రజల కొంగుబంగారం కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల్లో ఆదివారం ఉదయం ఆత్మకూరులోని ఎస్బీఐ బ్యాంకులో ఉన్న స్వామివారి స్వర్ణాభరణాల ఊరేగింపు వైభవంగా సాగింది. రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి,దేవరకద్ర ఎమ్మెల్యే జీ మధుసూదన్ రెడ్డి ఆభరణాల ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు ప్రతినిధులతో పాటు భారీ ఎత్తున ప్రజలు హాజరయ్యారు.



కొమరం భీమ్ వారోత్సవాల సందర్భంగా

# రక్తదానం హిందూ వాహిని



**వనపర్తి బ్యూరో అక్టోబర్ 26 (జనంసాక్షి)**
రజాకార్ల నుండి తెలంగాణ విముక్తి కోసం పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించిన వీరుడు మన కొమరం భీమ్ అలాంటి వీరిని స్మరించుకుంటూ, హిందూ వాహిని వనపర్తి పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త దానం చేయడం జరిగింది. హిందూవాహిని జిల్లా కన్వీనర్ అరుణ్ గౌడ్ మాట్లాడుతూ భారతదేశంలో ఆదివాసీల హక్కుల కోసం జరిగిన పోరాటాలు చారిత్రాత్మకమైనవి ఆది వాసీలపై నిజాం నవాబులు చేసిన దోపిడీ, దౌర్జన్యాలను వ్యతిరేకిస్తూ వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించి'జల్-జంగిల్-జమీన్' నినాదానికి ప్రతీకగా నిలిచిపోయూరు. తెలంగాణ రాష్టం కోసం తన ప్రాణాలు అర్పించిన యోధుడు మన కొమరం భీమ్.కోమరం భీమ్ అలాంటి ధైర్య సాహసాలు కలిగిన మహెూన్నత వ్యక్తి చరిత్రలో నిలిచిపోవా లన్నా వారి త్యాగాలను స్మరించుకొని నేటి యువత వారి మార్గదర్శకాల్లో నడవాలని కొరుకంటూ రక్తదానం చేయడం జరిగిందన్నారు. ముఖ్య అతిధిగాటివివిపి సూపర్డెంట్ చైతన్య గౌడ్, హిందూ వాహిని పాలమూరు విభాగ్ కన్వినర్ అభి లాష్ హౌదేకార్ పాల్గొన్నారు రక్తదానం చేసిన కార్యకర్తలను అభినందించడం జరిగిందన్నారు. డాక్టర్ మీనాక్షి, పట్టణ కన్వీనర్ నంద, నీలేష్,మాణి, మల్లికార్జున్ రమేష్ తదితర హిందూ వాహిని కార్యకర్తలు పాల్గన్నారు.

## భవాని మాత ఆలయంలో ధ్వజ స్థంభ ప్రాతిష్ఠాపనకు ప్రముఖులు హాజరు

**మొగుడంపల్లి,అక్టోబర్ 26(జనం సాక్షి):** మండల పరిధిలోని ధనశ్రీ గ్రామంలోని భవాని మాత ఆలయంలో ధ్వజ స్థంభ ప్రాతిష్ఠాపన మహోత్సవం అక్టోబర్ 28 మంగళవారం ఉదయం 11:16 నిమిషాలకు ఘనంగా నిర్వహించేం దుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆలయ ప్రాంగణం పూలతో, విద్యుత్ దీపాలతో అద్భుతంగా అలంకరించబడుతోంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రము ఖులు హాజరు కానున్నారు. శ్రీ ష. బ్ర 108 వీరేశ్వర శివచార్య మహా స్వాములు హీరా మాట్ ధనశ్రీ, శ్రీశ్రీశ్రీ 108 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్ బర్దిపూర్ ఆశ్రమం, శ్రీ ష. బ్ర డా. చంద్రశేఖర్ శివచార్య మహా స్వాములు హీరా మాట్ బీమాలఖేడ్, శ్రీ డా. రాజయ్య స్వామి ఆశ్రమం రంజోల్ స్వామిజీ పాల్గొననున్నారు. ఈ



మహోత్సవాన్ని శ్రీమతి శశికల మాత ఆధ్వర్యంలో భక్తులు, గ్రామస్థులు కలిసి నిర్వహిస్తున్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ...జై భవాని మాత కృపతో ఈ ధ్వజ స్థంభ ప్రతిష్ఠాపన విజయవంతం కావాలని అందరు భక్తులు ప్రార్థిస్తున్నారని తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**జోగిపేట అక్టోబర్26(జనంసాక్షి) :** మండల పరిధిలోని నేరడిగుంట గ్రామానికి చెందిన వడ్డే దశరథ్ అనారోగ్యంతో మృతి చెందడం తో ఈ సంఘటన తెలుసుకున్న నేరడిగుంట గ్రామానికి చెందిన ఒగ్గు సాయి కిరణ్ ఆది వారం గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబ స భ్యులను పరామర్శించి, అంత్యక్రియల కోసం రూ.10 వేల ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేసి ఓదార్చారు. అండగా ఉంటానని ఒగ్గు సాయి కిరణ్ మృతుని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. మృతుడు వడ్డే దశరథ్ మృతదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. సాయి కిరణ్ వెంట యూత్ నాయకులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## అనుమతి లేకుండా దేవాలయ గట్టులో రాళ్ళు బ్లాస్టింగ్

**కృష్ణ, అక్టోబర్ 26 (జనం సాక్షి):** అనుమతి లేకుండా మండలం గుడెబల్లూరు గ్రామ శ్రీ వేంకటేశ్వర తిమ్మప్ప స్వామికి దీపం పెట్టె గట్టులో గుర్తు తెలియని వ్యక్తులు బ్లాస్టింగ్ చేసి రాళ్ళు అక్రమంగా సహజ సంపదను కొల్లగొట్టుతున్నరని ఎవరు పట్టించుకుంట లేరని ఆదివారం గ్రామస్తులు, ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధించిన దేవాదాయ శాఖ అధికారిలు తనిఖీ చెయలని అన్నారు.



## ఐడియస్‌యంటి కాలనీ కార్యవర్గ సమావేశం

**గట్టు, అక్టోబర్ 26 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా, గద్వాల మున్సిపల్ పరిధిలోని ఐడియస్ యంటి కాలనీలోని కార్యవర్గ సమావేశం కాలనీ పార్కులో నిర్వహించారు. ఐడి యస్‌యంటి కాలనీ అధ్యక్షులు నరసింహులు గారి అధ్యక్షతన కాలనీలోని కార్యవర్గ సభ్యులతో సమస్యలు పరిష్కరణ కొరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. కాలనీలోని సమస్యల విషయాల పై గతంలో చాలాసార్లు కలెక్టర్లకు, మున్సిపల్ కమిషనర్లకు వినతి పత్రాలు అందజేసినప్పటికీ ఇప్పటివరకు తీరు మారలేదు అదే విషయాలపై మరొకసారి సమావేశం ఏర్పాటు చేశారు. కాలనీలో కొంతవరకు వాటర్ పైప్ లైన్స్ మిషన్ భగీరథ లైన్ లేక ఇబ్బంది పడుతున్నారని, అదే విధంగా కాలనీలోనే వినాయకులు ఏర్పాటు చేసే ప్రాంతంలో వినాయకులను ముస్తాబు చేసే స్ప్రే



ద్వారా అనారోగ్యాలకు గురి కావడం జరుగుతు ంది. కావున పిచ్చి మొక్కలను వెంటనే తొలగించా లని, మరొకసారి అధికారులకు తెలియపరిచి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని కాలనీ ప్రెసిడెంట్ నర్సిములు తెలిపారు. ఉప అధ్యక్షులు హనుమంతు, జనరల్ సెక్రెటరీ చెన్నకేశవులు, కార్యవర్గ సభ్యులు చిరుముదిరాజ్, ఉష కుమార్, కాజా పాషా, వెంకటేష్, మహేష్ గౌడ్, టినర్సింలు, ఖాజాహుస్సేన్ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన మహాలింగరాయ స్వామి జాతర

**నారాయణపేట అక్టోబర్ 26 (జనం సాక్షి):** నారాయణపేట మండలం, సింగారం గ్రామం లోని గట్టుపై వెలిసిన మహాలింగరాయ స్వామి జాతర ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారం భమయ్యాయి. రెండు రోజుల పాటు జరిగే ఉత్స వాల్లో భాగంగా మొదటి రోజు ఉదయం బీరప్ప దేవాలయం నుంచి మేళాతాళలతో పల్లకి సేవ ఊరేగింపు కన్నుల పండువగా సాగింది. దారి పొడవునా మహిళలు నీళ్లు పోస్తు స్వాగతం పలికా రు. గ్రామ శివారులోని సింగారం వాగు వద్ద ఉత్స వ మూర్తులకు గంగ స్నానం చేయించి అనంతరం పల్లకి సేవ ఊరేగింపు మహాలింగ రాయ స్వామి ఆలయం వద్దకు చేరుకుంది. భక్తులు భక్తిశ్రద్దలతో స్వామివారిని



దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం సింగారం, జాజాపూర్ గ్రామ ప్రజలచే స్వామివారికి జ్యోతుల కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. గ్రామం నుంచి మహిళలు తలపై జ్యోతులను తీసుకెళ్లి స్వామి వారికి అర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

## జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా అనాధ వృద్ధుల ఆదరణ

**నంగునూర్ అక్టోబర్ 26(జనం సాక్షి)**
బాలవికా సంస్థ అనుబంధమైన జాన వికాస సంస్థ ఆధ్వర్యంలో అనాధ వృద్ధుల ఆదరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సిద్దిపేట పట్టణంలోని బాలవికాస్ ఆఫీసులో దాతలు సహకారంతో 30 మంది బిడ్డలు ,కొడుకులు లేని అనాధ వృద్ధులకు, వికలాంగుల పిల్లలకు 25 కేజీల బియ్యం , బట్టలు దుప్పట్లు, నిత్యవసర సరుకులు, వికలాంగుల పిల్లలకు స్కూల్ బ్యాగ్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాల వికాస మహిళ కోఆర్డినేటర్ అన్న మేరీ, సుజాత మాట్లాడుతూ బాలవికాస్ సంస్థ వాటర్ ప్లాంట్స్, సేంద్రియ వ్యవసాయం,



వాటర్ షెడ్, మహిళాభివృద్ధి పథకం, హ్యాండ్ బోర్లు వేయడం, చెరువుల పూడికలు పలు కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేయడం జరుగుతుందని, బాలవికాసంస్థ ఆధ్వర్యంలో 1200 మంది అనాధ వృద్ధులకు తెలంగాణ వ్యాప్తంగా దాతల సహకారంతో నిత్యవసర సరుకులు, అందించడం జరుగుతుం దని అన్నారు. దాతలు చల్లారం సుధాకర్ రెడ్డి ,చల్లారం రాజశేఖర్ రెడ్డిలు మాట్లాడుతూ బాలవికా సంస్థ చేసే కార్యక్రమాల్లో ప్రతి కార్యక్రమానికి సహకారం అందిస్తామని అనాధ వృద్ధులకు వికాస పిల్లలకు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో దాతలు మోత్కు కరుణాకర్, కోటి, విష్ణు, రాజు భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.



## కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు ఆత్మకూర్ ఎస్బిఐ బ్యాంక్ నుండి బంగారు ఆభరణాలు తరలింపు

**అమరచింత, అక్టోబర్ 26 (జనం సాక్షి) :** శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల భాగంగా ఆదివారంఅమరచింత మండల కేంద్రం నుండి లాంఛనంగా స్వామి వారికి పట్టు వస్త్రాలను ఆలయ కమిటీకి మంత్రి వాకిటి శ్రీహరి అప్పగించారు. ఆత్మకూరు మండలంలోని ఎస్బిఐ బ్యాంక్‌లో స్వామివారి ఆభరణాలు ఊరేగింపుగా కోలాటాలతో డోలు భాజా భజంతులతో తీసుకువెళ్లి అమ్మపురం గ్రామంలో దొరకు అందజేశారు. ఈరోజు సాయంత్రం వస్తాలను ఆభరణాలను స్వామివారికి అలంకరిస్తారని కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, సీతా దయాకర్ రెడ్డి, నాగరాజ్ గౌడ్, అరవింద్ రెడ్డి, ప్రశాంత్ కుమార్ రెడ్డి, రహమతుల్లా, అయూబ్ ఖాన్, పరమేష్, తులసిరాజు, మొగిలి గంగాధర్ గౌడ్, వెంకటన్న, మహేందర్ రెడ్డి, అరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు ఆయా గ్రామ మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు ఆయా గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆగం చేస్తున్న ఉపాధి హామీ పథకం

**- బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంబి బాలకృష్ణ**



**జడ్చర్ల, అక్టోబర్ 26 (జనంసాక్షి):** ప్రభుత్వం అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకంతో గ్రామీణ ప్రాంతాల రైతులు ఆగమవుతున్నారని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంబి బాలకృష్ణ అన్నారు. ఆదివారం ఎంబి బాలకృష్ణ పత్రికా ప్రకటన ద్వారా తెలుపుతూ గ్రామాలలో రైతులు రోజువారి కూలీలు దొరక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పండించిన పంటలు అకాల వర్షాల వల్ల పాడవుతున్నాయని, సమయానికి కూలీలు దొరకక పంటలు నేలపాలు అవుతుంటే గ్రామాలలో అధికారులు ఉపాధిహామీ పనులంటూ కూలీలను ఉపాధి హామీ పథకంలో పనులు చేయిస్తుండడంతో రైతులకు సకాలంలో వ్యవసాయ కూలీలు దొరకక తీవ్ర నష్టానికి గురవుతున్నారని, అందుకు రైతులను ఆదుకునేందుకు అధికారులు ఉపాధి హామీ కూలీలను రైతుల వ్యవసాయ పొలాల్లో పనులకు తోడ్పడేందుకు చర్యలు తీసుకోవాలని, లేదా ఉపాధి పనులు గ్రామాలలో నిలుపువేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ పనులు నిలిపివేస్తే కూలీలు రైతుల పంట పొలాల్లో పనులకు వెళితే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.

## జెట్టి సురేందర్ ఆహ్వాన మేరకు గృహప్రవేశం వేడుకలు

**- పాల్గొన్న విలేకరులు, కాంగ్రెస్ నాయకులు**

**వీపనగండ్ల,అక్టోబర్ 26 (జనం సాక్షి) :** వీపనగండ్ల మండల కేంద్రంలో సబ్ రిజిస్టర్ అధికారి జెట్టి సురేందర్ ఆహ్వానం మేరకు నూతన గృహప్రవేశానికి మండల విలేకరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. మండల కేంద్రానికి చెందిన సబ్ రిజిస్టర్ జెట్టి సురేందర్ నూతన గృహప్రవేశానికి ఉమ్మడి వీపనగండ్ల మండల మాజీ జెడ్పిటిసి కృష్ణ ప్రసాద్, చిన్నంబావి మండల మాజీ సర్పంచ్ రంజిత్ కుమార్, మండల విలేకరులు పాల్గొన్నారు. ఆంజనేయులు, శ్రీనివాసులు, బాలస్వామి, సూర్యనారాయణ, ముంత శేఖర్, మీసాల నాగరాజు, శశిధర్ గౌడ్, మధుసూదన్, కాంగ్రెస్ నాయ కులు తేజ,వడ్డేమాన్ బి చ్చన్న, జెట్టి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

